teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 327 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 16 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## రాష్ట్రంలో పుష్కరాలకు ముహూర్తం ఫిక్స్

మే 15 నుంచి రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలు ప్రారంభం

ఈ తరుణంలోనే పుష్కరాలు వెబ్‌సైట్ లాంచ్




.. వివరాలు 2లో



## సీఎల్పీ మీటింగ్‌లో సంచలన నిర్ణయం

పార్టీ అభివృద్ధికి ఎమ్మెల్యేలు జీతంలో రూ.25 వేలు ఇవ్వాలి

ఇక నుంచి ఎమ్మెల్యేలంతా జనాల్లో ఉండాలి

02



## గణనీయంగా పెరగనున్న సౌర విద్యుత్ సామర్థ్యం

2026-27 ఆర్థిక సం. నాటికి 25-30 గిగావాట్ల పెరుగుదల

02



# అందుబాటులోకి వచ్చిన భూ భారతి పోర్టల్

### పలు ప్రత్యేక మాడ్యూల్స్‌ను పొందుపరిచిన ప్రభుత్వం

- ప్రతి మాడ్యుల్లో ప్రత్యేకంగా తెలంగాణ తల్లితో కూడిన లోగో
- నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్
- జూన్ 2న పూర్తి స్థాయిలో అందుబాటులోకి పోర్టల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. ఈ పోర్టల్‌లో పది మాడ్యూల్స్ ఉన్నాయి. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్‌ను పొందుపరిచారు.

## పిల్లల అక్రమ రవాణా కేసులో సుప్రీం కోర్ట్ మార్గదర్శకాలు

విచారణకు కోర్టు ఆరు నెలల గడువు విధింపు

దిగువ కోర్టులకు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశాలు



దేశ వ్యాప్తంగా పిల్లల అక్రమ రవాణా సంబంధిత నేరాల నివారణ మరియు వేగవంతమైన విచారణ కోసం సుప్రీంకోర్టు మంగళవారం కఠినమైన మార్గదర్శకాలను నిర్దేశించింది.

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): పిల్లల అక్రమ రవాణా కేసుల విచారణను ఆరు నెలల్లో పూర్తి చేయాలని దిగువ కోర్టులకు ఆదేశాలు జారీ చేయాలని జస్టిస్‌లు జెబి పార్దివాలా మరియు ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టులను ఆదేశించింది. న్యాయంలో

మిగతా 2 లో




## ప్రారంభమైన టీజీ టెట్ దరఖాస్తు ప్రక్రియ

### ఈ నెల 30 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరణ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ టెట్ దరఖాస్తులప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30 వరకుఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఒక పేపరు రూ.750, రెండు పేపర్లకు రూ.1000గా ఫీజునిర్ణయించారు. అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు వస్తేహెల్ప్ డెస్క్ (7093958881, 7093468882) ఈ నెల 15నుంచి జులై 22 వరకు అందుబాటులో ఉంటుంది. టెట్పరీక్షలు జూన్ 15 నుంచి 30 వరకు ఆన్లైన్లో

మిగతా 2 లో

## రాష్ట్రంలో హీట్‌వేవ్‌పై సర్కార్ అలర్ట్

ఎండలు మండుతున్న దృష్ట్యా అధికారులకు సూచనలు

హీట్‌వేవ్ పై యాక్షన్ ప్లాన్ అమలుకు ఆదేశాలు



హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో హీట్‌వేవ్‌పై సర్కార్ అలర్ట్ అయింది. రాష్ట్రంలో ఎండలు మండుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసింది. హీట్‌వేవ్ సమస్యపై యాక్షన్ ప్లాన్

మిగతా 2 లో



## అన్నదాతకు వాతావరణశాఖ శుభవార్త

- ఏడాది ముందుగానే రానున్న నైరుతి రుతుపవనాలు
- దేశమంతా విస్తారంగా వానలు కురిసే అవకాశం
- సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు

2లో



## కేసీఆర్ అంతా మంచి వ్యక్తిని కాదు

కొంచెం రౌడీ టైప్ అంటూ ఎమ్మెల్సీ కవిత హాట్ కామెంట్స్

కొందరి పేర్లను పింక్ బుక్‌లో నోట్ చేసుకుంటున్నాం

అధికారంలోకి వచ్చాక వదిలి పెట్టే ప్రసక్తే లేదంటూ వార్నింగ్

.. వివరాలు 2లో

## గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీగా చలివేంద్రాల ఏర్పాటు



- ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాల ఏర్పాటు
- మంత్రి సీతక్క ఆదేశాలతో పీఆర్ఆర్డీ కార్యాచరణ

02



## ఇందిరమ్మ ఇళ్ల చెక్కుల పంపిణీ షురూ

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన చెక్కుల పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన విషయం

మిగతా 2 లో



## 100 రోజుల పాటు సికింద్రాబాద్ స్టేషన్ మూసివేత

రైల్వేస్టేషన్ ఆధునీకరణ నేపథ్యంలో కీలక నిర్ణయం

రైళ్లను చర్లపల్లి జంక్షన్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు మళ్లింపు

.. వివరాలు 2లో

## ఇంటర్ ఫలితాల పై బోర్డు సెక్రటరీ ప్రకటన

ఏప్రిల్ చివరి వారంలో విడుదల చేస్తామని స్పష్టం

స్పాట్ వాల్యూయేషన్, ర్యాండమ్ రీ వాల్యూయేషన్ పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ఇంటర్ ఫలితాల ప్రకటనపై ఇంటర్ బోర్డు సెక్రటరీ ఐఏఎస్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ఏప్రిల్ చివరి వారంలో విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ తో పాటు ర్యాండమ్ రీ వాల్యూయేషన్ ప్రక్రియ పూర్తైంది. చివరి ప్రాసెస్ లో భాగంగా వెరిఫికేషన్ కోసం సీజీజీకి పంపించినట్లు సెక్రటరీ

మిగతా 2 లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ లకు షాక్



ఇరువురి పేర్లను చార్జ్‌షీట్‌లో పేర్కొన్న ఈడీ

02

# అందుబాటులోకి వచ్చిన భూ భారతి పోర్టల్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. ఈ పోర్టల్‌లో పది మాడ్యూల్స్ ఉన్నాయి. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్‌ను పొందుపరిచారు. పోర్టల్‌లో సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫొటోలు ఉన్నాయి. తెలంగాణ రాజముద్ర, తెలంగాణ రైసింగ్ లోగోలు, ప్రతి మాడ్యుల్లో ప్రత్యేకంగా రూపొందించిన తెలంగాణ తల్లితో కూడిన లోగోను పొందుపరిచారు. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద భూభారతి పోర్టల్ జూన్ 2వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.




## ఇంటర్ ఫలితాలపై బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రకటన

మొదటి పేజీ తరువాయి

కృష్ణ ఆదిత్య తెలిపారు, ఈ నెల 20 నాటికి ఫలితాలు వెల్లడించేందుకు అంతా రెడీగా ఉంటుందని. 20 తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఆధారంగా ఫలితాలు వెల్లడిస్తామని చెప్పారు. సాధారణంగా ఇంటర్ ఫలితాలు స్పాట్ వాల్యూయేషన్ తర్వాత సీజీజీ వెరిఫికేషన్ అవగానే ఇస్తారు. కానీ తొలిసారిగా స్పాట్ వాల్యుయేషన్ తర్వాత ర్యాండమ్ రీ వాల్యూయేషన్ చేసి మరి ఫలితాలను వెల్లడిస్తున్నారు. ఫలితాల వెల్లడి తర్వాత ఏటా 60 వేల మంది విద్యార్థులు ఒకటి, రెండు మార్కులు తక్కువ వచ్చాయని రీ వాల్యూయేషన్ కు అప్లై చేస్తున్నారు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ముందే తక్కువ మార్కుల తేడాతే ఫెయిల్ న పేపర్లను మరోసారి వాల్యూయేషన్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులకు నష్టం జరగకుండా ఉంటుందని అంటున్నారు. ఇంటర్ రిజల్ట్స్ ఇచ్చాక విద్యార్థులు కావాలంటే రీ వాల్యూయేషన్ కు అప్లై చేసుకునే ఛాన్స్ ఎప్పటిలానే ఉంటుందని అన్నారు.

## కేసీఆర్ అంతా మంచి వ్యక్తిని కాదు

కామారెడ్డి, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): నేను కేసీఆర్ అంతా మంచి వ్యక్తిని కాదని తాను కొంచెం రౌడీ టైప్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు అధికారులు, కాంగ్రెస్ నేతలు ఇబ్బందులు పెడుతున్నారని వాళ్లందరి పేర్లను పింక్ బుక్‌లో నోట్ చేసుకుంటున్నామన్నారు. అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ శ్రేణులను ఇబ్బందులకు గురి చేసిన ఏ అధికారి, కార్యకర్తలను వదిలి పెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన మంగళవారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుక తెలంగాణ కుంభ మేళా అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. మా పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే మాటల ప్రభుత్వమని 15 నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఎద్దేవా చేశారు. డబ్బులు, అధికారం కోసమే కొందరు కాంగ్రెస్‌లోకి వలస వెళ్లారని పరోక్షంగా బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని విమర్శించారు. బాన్సువాడలో ఉప ఎన్నిక వస్తే గులాబీ జండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పాలన కోరుకుంటున్నారని అన్నారు.

## 100 రోజుల పాటు సికింద్రాబాద్ స్టేషన్ మూసివేత

సికింద్రాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభమవుతోన్న వేళ రైల్వే ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 100 రోజుల పాటు స్టేషన్ పరిధిలోని మొత్తం ఆరు ప్లాట్‌ఫామ్‌లను మూసివేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో దాదాపు 120 రైళ్లను చర్లపల్లి రైల్వే జంక్షన్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు దారి మళ్లించనున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంలో భాగంగా భారీ స్కై కాంకోర్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జ్‌లను నిర్మించనున్నారు. ఇందులో 110 మీటర్ల వెడల్పు, 120 మీటర్ల పొడవుతో నిర్మించనున్న భారీ స్కై కాంకోర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందులో రిటైల్ ఔట్‌లెట్స్, రెస్టారెంట్లు, కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ప్లాట్‌ఫాం నెం.2-3, 4-5లలో దాదాపు 50 రోజుల పాటు పనులు కొనసాగనున్నాయి. అక్కడ పనులు పూర్తి అయిన వెంటనే నాలుగు ప్లాట్‌ఫామ్స్‌ను పున: ప్రారంభిస్తున్నారు. అనంతరం ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు పనులు ప్రారంభిస్తారు.



## ప్రారంభమైన టీజీ టెట్ దరఖాస్తు ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి




నిర్వహించనున్నారు. ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000గా ఫీజు నిర్ణయించారు. అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు వస్తే హెల్ప్‌డెస్క్(7093958881, 7093468882) ఈ నెల 15 నుంచి జులై 22 వరకు అందుబాటులో ఉంటుంది. టెట్ పరీక్షలు జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. గతంలో 2024 మే 20 నుంచి జూన్ 2 వరకు టెట్ నిర్వహించారు. ఈ పరీక్షకు రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది హాజరయ్యారు. కాగా త్వరలో డీఎస్సీ చేపడతామని ప్రభుత్వం వెల్లడించడంతో ఈసారి టెట్‌కు ఎక్కువ దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. పరీక్ష ఫీజును ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1,000గా నిర్ణయించారు. బీఈడీ చేసిన అభ్యర్థులు రెండు పేపర్లు రాసే అవకాశం ఉంటుంది. దరఖాస్తుతో పాటే ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. లాంగ్వేజ్ పండిట్లు కూడా సంబంధిత అర్హతలతో దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీజీ టెట్) దరఖాస్తుల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఒక పేపర్‌కు రూ.750, రెండు పేపర్లకు రూ.1000గా ఫీజు నిర్ణయించారు. అభ్యర్థులకు ఏమైనా ఇబ్బందులు వస్తే హెల్ప్‌డెస్క్(7093958881, 7093468882) ఈ నెల 15 నుంచి జులై 22 వరకు అందుబాటులో ఉంటుంది. టెట్ పరీక్షలు జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు.

## అన్నదాతకు భారత వాతావరణ శాఖ శుభవార్త

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): అన్నదాతకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు రానున్నాయని దేశమంతా విస్తారంగా వానలు కురిసే అవకాశముందని వెల్లడించింది. కొన్ని రీజన్లలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ ఏడాది 105 శాతం వర్ష శాతానికి ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొంది.జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా ఈసారి 105 శాతం అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ వెల్లడించింది. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు తెలిపింది.



## ఇందిరమ్మ ఇళ్ల చెక్కుల పంపిణీ షురు

మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. పథకం తొలి దశలో అత్యంత పేదలైన, నిజమైన అర్హులకే ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఇందిరమ్మ ఇళ్ల చెక్కుల పంపిణీ షురు చేశారు. మంగళవారం శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా జిల్లాలకు సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల చెక్కులను పంపిణీ చేశారు. అందులో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. ఇందిరమ్మ ఇల్లులో మొట్టమొదటి బిల్లును దేవరకద్రకు చెందిన తెలుగు లక్ష్మి, మరికొందరు లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు.

## గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీగా చలివేంద్రాల ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): వేసవి దాహన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (పీఆర్ఆర్‌డీ) శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్‌ఆర్‌డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్‌ఆర్‌డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్‌ఆర్‌డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్‌ఆర్‌డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్‌ఆర్‌డీ స్పష్టం చేసింది.

## పిల్లల అక్రమ రవాణా కేసులో సుప్రీం కోర్ట్ మార్గదర్శకాలు



మొదటి పేజీ తరువాయి

జాప్యాన్ని నివారించడానికి ఇటువంటి కేసులను రోజువారీ ప్రాతిపదికన విచారించాలని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పిల్లల అక్రమ రవాణా కేసులో నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను విచారిస్తూ కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పిల్లల అక్రమ రవాణా కేసులను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరును మరియు పిల్లల అక్రమ రవాణా నిందితులకు బెయిల్ జారీ చేసిన అలహాబాద్ హైకోర్టును కోర్టు విమర్శించింది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే దానిని తీవ్రంగా పరిగణించి, కోర్టు ధిక్కారంగా పరిగణించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఒక ముఖ్యమైన దిశలో, ఆసుపత్రి నుండి నవజాత శిశువు దొంగిలించబడితే, తీసుకోవలసిన మొదటి చర్య సంబంధిత ఆసుపత్రి లైసెన్స్‌ను రద్దు చేయడమేనని కోర్టు పేర్కొంది. దొంగిలించబడిన శిశువును కొడుకును కనాలని కోరుకునే జంటకు ప్రసవించడం ఈ కేసులో ఉంది.

## సీఎల్పీ మీటింగ్‌లో సంచలన నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని నోవోటెల్ వేదికగా జరుగుతోన్న సీఎల్పీ మీటింగ్‌లో సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అభివృద్ధికి ప్రతీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జీతం నుండి రూ.25 వేలు ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఎమ్మెల్యేలంతా జనాల్లో ఉండాలని విస్తృతంగా గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. అంతేకాదు పార్టీ లైన్ దాటి ఎవరూ మాట్లాడకూడదని పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తా అంటే కుదరదని అన్నారు. భయపడే పరిస్థితిలో పార్టీ లేదని చెప్పారు. అద్దంకి దయాకర్‌లాగా అందరూ ఓపికతో ఉండాలని దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టే ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రివర్గ విస్తరణ అంశం హైకమాండ్ చూసుకుంటుందని దీని గురించి ఎవరూ బహిరంగంగా బయట మాట్లాడొద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సీఎల్పీ సమావేశంలో ప్రధానంగా నాలుగు అంశాలపై చర్చ చేశారు. భూభారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ వర్గీకరణ అంశాలతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విషయంపై నేతలు చర్చించారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు, సలహాలను ఈ భేటీలో తీసుకున్నారు. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు.

## గణనీయంగా పెరగనున్న సౌర విద్యుత్ సామర్థ్యం



న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): స్వచ్ఛమైన శక్తి వైపు గణనీయమైన ముందడుగులో, భారతదేశ పైకప్పు సౌర విద్యుత్ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి 25-30 గిగావాట్లకు చేరుకుంటుంది. ఈ విస్తరణ భారతదేశం యొక్క విస్తృత శక్తి పరివర్తన లక్ష్యాల ద్వారా నడపబడుతుంది, దేశ స్వచ్ఛమైన శక్తి రోడ్‌మ్యాప్‌లో సౌర విద్యుత్ కేంద్ర స్తంభంగా ఉద్భవించింది. కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక ప్రకారం, రాబోయే రోజుల్లో దేశ వాణిజ్య మరియు పారిశ్రామిక విభాగాల వృద్ధిలో పైకప్పు సౌర విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. దేశంలోని పెద్ద శక్తి పరివర్తన ఆశయాల కారణంగా, భారతదేశ గ్రీన్ ఎనర్జీ వ్యూహంలో కీలకమైన భాగంగా రూఫ్‌టాప్ సోలార్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రస్తుత మొత్తం పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 220 గిగావాట్లకు చేరుకోవడం మరియు 2030 నాటికి 300 %+ఔ% ప్రతిష్టాత్మక జాతీయ సౌర సామర్థ్య లక్ష్యంతో, రూఫ్‌టాప్ వ్యవస్థలు - ముఖ్యంగా వాణిజ్య మరియు పారిశ్రామిక రంగాలలో - కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. ప్రభుత్వం నేతృత్వంలోని కార్యక్రమాలు, నెట్ మీటరింగ్ వంటి విధాన మద్దతు, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం మరియు తగ్గుతున్న సౌర సాంకేతిక వ్యయాలు పైకప్పు సౌర విద్యుత్ స్వీకరణకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన అటువంటి ప్రోత్సాహకం నుండి వచ్చింది, ఇది 1 కోటి గృహాలలో పైకప్పు సౌర యూనిట్ల ఏర్పాటును లక్ష్యంగా చేసుకుని 78,000 రూపాయల వరకు సబ్సిడీలను అందిస్తుంది.

## రాష్ట్రంలో హీట్‌వేవ్‌పై సర్కార్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి

అమలు చేయాలంటూ అధికారులకు ఆదేశాలు చేసింది. తీవ్రమైన ఎండలు, వడగాలులు, వడదెబ్బ వంటి కారణాలతో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబాలకు ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 4 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి వీలుగా జీవో విడుదల చేసింది. వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే గతంలో రూ.50 వేలు చెల్లించేవారు. ఆ ఎక్స్‌గ్రేషియాను రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు సర్కార్ పెంచింది. ఈ మేరకు మంగళవారం రెవెన్యూ(డిజాస్టర్ మేనేజ్‌మెంట్) డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రంలో పుష్కరాలకు ముహూర్తం ఫిక్స్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పుష్కరాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. మే 15 తేదీ 2025 నుంచి తెలంగాణ రాష్ట్రంలో సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. ఈ తరుణంలోనే సరస్వతి పుష్కరాలు వెబ్‌సైట్ లాంఛ్ చేశారు. సరస్వతి పుష్కర్ - 2025 వెబ్ పోర్టల్ , మొబైల్ యాప్ ను తెలంగాణ మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ ప్రారంభించారు. మే 15 2025 నుంచి 26 మే 2025 వరకు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో పుష్కరాలు జరుగనున్నాయి




## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ లకు షాక్




న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈడీ భారీ షాకిచ్చింది. వీరిద్దరి పేర్లను ఈడీ తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు నోటీసులిచ్చిన ఈడీ. తాజాగా సోనియా, రాహుల్ పేర్లను చార్జ్‌షీట్‌లో పొందుపరిచింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ నమోదు చేసిన ఛార్జ్‌షీట్‌పై ఈనెల 25వ తేదీన రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనుంది. కాగా, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఏజేఎల్, యంగ్ ఇండియన్‌పై మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఏజేఎల్ నేషనల్ హెరాల్డ్ న్యూస్ ప్లాట్‌ఫారం (వార్తాపత్రిక, వెబ్ పోర్టల్)నకు ప్రచురణకర్తగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ యంగ్ ఇండియన్‌లో 38 శాతం వాటాలతో అధిక వాటాదారులుగా ఉన్నారు. ఈడీ తన దర్యాప్తులో యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఉద్దేశపూర్వకంగా ప్రయోజనం చేకూర్చేదిగా పనిచేసిందని ఆరోపించింది. సంస్థ విలువను గణనీయంగా తక్కువగా అంచనా వేసి, రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను ఏజెఎల్ సేకరించిందని ఈడీ గుర్తించింది. రూ. 18 కోట్ల వరకు బోగస్ దానాలు, రూ. 38 కోట్ల వరకు బోగస్ అడ్వాన్స్ అద్దె, రూ. 29 కోట్ల వరకు బోగస్ ప్రకటనల రూపంలో అక్రమంగా రాబడిని సంపాదించుకునేందుకు యంగ్ ఇండియన్ ప్రయత్నించిందని ఈడీ చెబుతోంది. ఈ క్రమంలోనే రూ. 661 కోట్ల ఏజెఎల్ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ నోటీసులిచ్చింది.

# భూ భారతి నూతన చట్టంపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం పై తహసీల్దార్ల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణిలు పాల్గొని భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించడమైనది. ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళా వేదిక నందు భూభారతి పోర్టల్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో భూభారతి చట్టం అమలు తీరు పై దిశ నిర్దేశాలని అమలుచేసే తీరును జిల్లా కలెక్టర్ ఆర్డీవోలు వివిధ మండలాల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించి ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని మండలాన్ని ఒక పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్దం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించడమైనది. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణలో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి నర్సంపేట ఉమారాణి మరియు సంబంధిత మండలాల తాసిల్దారులు కలెక్టరేట్ సూపరిడెంట్లు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ఛలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మంథని నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కాటారం మండల కేంద్రంలో మల్హర్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమెల మండలాలకు చెందిన బీర్ఎస్ పార్టీ నాయకులతో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దిశ నిర్దేశం చేశారు. అనంతరం భీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీగా పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 25 సంవత్సరంలో విజయవంతంగా అడుగు పెడుతున్న సందర్భంగా అధినేత కేసీఆర్ గారి పిలుపు మేరకు ఎప్రిల్ 27 న నిర్వహించబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో భీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ జెండా ను ఆవిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు, కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారన్నారు. ఎప్పటికైనా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న భీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



కన్నాయిగూడెం, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని గుర్రేవుల గ్రామానికి చెందిన వాసంపెల్లి ముత్తమ్మ ఇటీవల అనారోగ్య కారణంచేత మరణించడం జరిగింది. వాసంపెల్లి ముత్తమ్మ పెద్దకర్మ ఉన్నందున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోని వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల పార్టీ ఇన్చార్జి జాడి రాంబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నెంబర్ ములుగు జిల్లా సునార్కని రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీదరి సుమన్, మండల సీనియర్ నాయకులు బొగ్గుల సుధాకర్, గడ్డం లచ్చ బాబు, చిట్యాల అరుణ్ కుమార్,తడకల మధుకర్, పల్ల శ్రీను, రాంబాబు, సమ్మయ్య, నరేష్, మాదాసు రాజేందర్ పాల్గొన్నారు.

# కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు

కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి

ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం

కొర్రమీను పెంపకంలో రాష్ట్రానికి జిల్లా ఆదర్శం కావాలి

చేపల పెంపకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదు, ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే, తక్కువ పడినా కూడా ఇబ్బందే ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరు. కానీ, అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ మరియు వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పౌండ్ నిర్మాణం, సుమారు మూడు లక్షల యాభై వేల రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్,దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని, చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పౌండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాల లోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని, రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు. ఈ దాన అనేది ఆటోమెటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి మరియు విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచం లో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది పడరు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయం లో లాభాలను పొందవచన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెక్ట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం, మార్కెటింగ్, చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై రైతులకు మరియు మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన మరియు సందేహాల నివృత్తి చేపట్టారు. అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం మరియు సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకంలో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్ మరియు జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకంలో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్ మరియు ఆక్వా కనెక్ట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు మరియు ఏపిఎంలు సుమారు 400 మంది పాల్గొన్నారు.

# భూమి హక్కుల రికార్డుగా.. భూ భారతి



మండలాల్లో అవగాహన పక్కాగా నిర్వహించాలి

రోజుకు రెండు మండలాల్లో సదస్సులను చేపట్టాలి

ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్లు, ఎంపీఓలు, ఏఈఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుల గురించి, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి – నూతన ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ చట్టం కింద హక్కుల రికార్డ్ ను రూపొందించడం, భూమి పై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూ భారతిలో హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నాడు భూములకు సంబంధించిన పహాణిలను ఆన్లైన్ లోనే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇప్పటివరకు 162 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. అదే విధంగా ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కుటుంబంలోని వ్యక్తుల వివరాల నమోదు, తీసివేతలను పకడ్బందీగా చేపట్టాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీపీఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రులు సీతక్క పొంగులేటిల చిత్రపటాలకు పాలాభిషేకం

భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టులో మండలాన్ని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు



వెంకటాపూర్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాలమేరకు మంగళవారం ములుగు నియోజకవర్గంలోని, వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలో ఎం ఆర్ ఓ ఆఫీసు కార్యాలయం ముందర వెంకటాపూర్ (రామప్ప) మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టులో వెంకటాపూర్ మండలంను కూడా ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రంలో ముఖ్యమంత్రివర్యులు-రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు-సీతక్క,రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు మల్లాడి.రాంరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్.రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డిలు రావడం జరిగింది. ధరణి చట్టం కారణంగా పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.అనవసరంగా రైతుబంధు, వందల ఎకరాల భూ కబ్జాలు, అక్రమదందాలు చేస్తూ అమాయకపు ప్రజలను పిండి పిప్పిచేసిన చరిత్రను మూట కట్టుకున్నారు. కాబట్టే, పేదప్రజల దృష్టిలో ఉంచుకుని పేదప్రజల అందుబాటులో ఉండేవిధంగా ఈ కొత్త చట్టాన్ని రూపొందించింది. ఇలాంటి గొప్ప నిర్ణయానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నోజు.సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు వేముల.చంద్రాకర్ రెడ్డి, మిల్కూరి.ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతరవేని.కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి, బ్లాక్ నాయకులు, మండల నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్రాప్ ఇన్సూరెన్స్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు

ములుగు, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): జిల్లాలో గత వారం రోజుల నుండి కురుస్తున్నటువంటి వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయినటువంటి రైతు సోదరులు వారు పంట రుణం తీసుకున్నప్పుడు కానీ లేదా తరువాత కానీ క్రాప్ ఇన్సూరెన్స్ చేసినట్లయితే వారు వెంటనే సంబంధిత బ్యాంకులో కానీ లేదా మీరు ఇన్సూరెన్స్ చేసినటువంటి కంపెనీ వారికి తెలియజేసినట్లయితే సంబంధిత ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళు తమ పంట పొలాలను పరిశీలించి నష్టపోయినటువంటి రైతు సోదరులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి నష్టపరిహారంతో పాటుగా ఇన్సూరెన్స్ కూడా వచ్చే అవకాశం ఉన్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించి సదరు ఇన్సూరెన్స్ కంపెనీ లను సంప్రదించవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన సిఎల్పీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ శంషాబాద్ లోని నోవాటెల్ హోటలో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ విప్ లు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సిఎల్పీ సమావేశంలో ప్రజాప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకొని వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఎస్సీ వర్గీకరణ, భూభారతి, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలకు అవగాహన కల్పించడంపై సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరియు పీసీసీ అధ్యక్షులు మహేష్కుమార్ గౌడ్, సీఎం సలహదారు వేం నరేందర్ రెడ్డి, గృహ



నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా




రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు.

# నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం భూ భారతి నూతన రెవెన్యూ చట్టం, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ మాత నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ సమస్యల పరిష్కారం



కొరకు వచ్చే ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ కు వచ్చే ప్రజల వివరాలు రిజిష్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ములుగు, ఖమ్మం నారాయణపేట, కామారెడ్డిలలో ఒక్కొక్క మండలాన్ని ఎంపిక చేసిందని తెలిపారు మే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాల్సి ఉంటుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సులు నిర్వహణ లో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో పూరెస్టు ఆఫ్ ది పూర్ కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాభితా అందజేయాలని, 22 నుంచి 30 తేదీ వరకు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హుల ఎంపిక చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం

### ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి



హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహశీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ,రాథోడ్ రమేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం గెజిటె ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రతి మండలంలో అమలులోకి వచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఒకే రోజు రెండు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే సదస్సులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు భూమి హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న వ్యక్తులను, మీసేవ కేంద్రాల ఆపరేటర్లను సదస్సులకు ఆహ్వానించాలన్నారు. ప్రజలు రైతులకు అనువైన ప్రదేశంలో సదస్సును నిర్వహించాల న్నారు . తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యలపై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని అన్నారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉ న్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు జానపదం బిరుదు రాజు రామరాజు



బిరుదు రాజు రామరాజు హై స్కూల్ విద్యార్థిగా ఉన్న నాటి నుండి, "భారతి" మొదలైన పత్రికలలో మానవల్లి, వేటూరి, నిడదవోలు, మల్లంపల్లి, వంటి పరిశోధకుల వ్యాసాలు, వారు సంపాదించిన గ్రంథములు పీటికలు చదివాడు. వారిలాగే సాహిత్య లోకానికి తెలియని క్రొత్త విషయాలు తాను కూడా చెప్పాలని నిశ్చయంతో పరిశోధన రంగంలో అడుగు పెట్టాడు. జానపద విజ్ఞానంలో విశ్వవిద్యాలయాల పరిశోధనల్లో దక్షిణ దేశభాషలన్నింటిలోనూ, బిరుదు రాజు రామరాజు యొక్క "తెలుగు జానపద గేయ సాహిత్యం" మొదటి సిద్ధాంత గ్రంథం అయింది. జానపద గేయ రంగంలో అనేక జానపద గేయాలు సంకలనాలు బిరుదరాజు రామరాజు ప్రకటించాడు. తెలుగులో, ఇంగ్లీషులో, జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పరిశోధనాత్మక పత్రాలు, రామరాజు చదివాడు. ఇంగ్లీషులో "ఫోక్ టేల్స్ ఆఫ్ ఏ పి." ఫోక్ లోరు ఆఫ్ ఏ పి. సౌత్ ఇండియన్ ఫోక్ సాంగ్స్, గ్లింప్సెస్ ఇన్ టూ, తెలుగు ఫ్లోక్ లోర్,అనే గ్రంథాలు బిరుదు రాజు ప్రకటించాడు. బిరుదు రాజు తెలంగాణ అంతా తిరిగి వందల కొద్ది తెలుగు, సంస్కృతంలో ఉన్న తాళపత్ర గ్రంధాలు, పదులకొద్దీ, శిలా శాసనాలను, సేకరించాడు. అచ్చు కాకుండా పడి ఉన్న తెలుగు, సంస్కృత కావ్యాలను దాదాపుగా నూరింటిని సాహిత్య ప్రపంచానికి తెలియజేశాడు. మరుగున పడిన మాణిక్యాలు, చరిత్రకి ఎక్కనీ చరితార్థులు, అనే పేరుతో అనేక వ్యాసాలు పత్రికల్లో బిరుదు రాజు రాశాడు.

పరిష్కరించిన, గ్రంధాలు:- సంస్కృతంలో కాళహస్తి కవి రచించిన 'వసు చరిత్రం' మధురవాణి రచించిన రామాయణ సార తిలకం, వెల్లలా ఉ మామహేశ్వర్లు 'శృంగార శేఖర బాణం' శ్రీకృష్ణదేవరాయల జాంబవతి పరిణాయ నాటకం, మొదటిసారిగా పరిష్కరించిన బిరుదు రాజు అనంత రామయ్య, సీతా విజయ చంపు వంటి సంస్కృత కృతులను బిరుద రాజు రామరాజు పరిష్కరించాడు.

తెలుగు గ్రంథాల పరిష్కరణ :- తెలుగులో బొడ్డు చర్ల చీన తిమ్మ కవి 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' చింతపల్లి ఛాయాపతి రాఘవాభ్యుదయం, వెంకటాద్రి నాయకుని సకల జీవసంజీవనం, పాల్కురికి సోమనాథుని, పండిత రాద్యోదాదహరణం, అనే కావ్యాలను మొదటగా సేకరించి ప్రకటించారు. బిరుదు రాజు రామరాజు, "ఉర్దూ తెలుగు నిఘంటువు"ను కూర్చారు. ఇంగ్లీష్ హిందీల నుండి నాలుగు గ్రంధాలు అనువదించాడు. బిరుదు రాజు పర్యవేక్షణలో 38 మంది ఎంఫీల్, పి హెచ్ డీలు సంపాదించారు.

తెలుగు జానపద విజ్ఞాన రంగంలో విశేషమైన కృషి చేసిన వ్యక్తి ఆచార్య బిరుదు రాజు రామరాజు, పరిశోధకుడిగా, పండితుడిగా, ఆచార్యుడిగా, జాతీయ వక్తగా ప్రసిద్ధి పొందిన ఈయన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో 1925 ఏప్రిల్ 16న జన్మించాడు. దేవునూరు, మడికొండ, హనుమకొండలో ప్రాథమిక విద్య మాధ్యమిక విద్యతోపాటు ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. తరువాత హైదరాబాద్ నిజాం కళాశాలలో ఇంగ్లీష్ మీడియం లో బిఏ పూర్తి చేశాడు. ఉ స్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ తెలుగు, ఖండవల్లి లక్ష్మీ రంజనం పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తి చేశాడు. 1952 లో ఉస్మానియా తెలుగు శాఖలో అధ్యాపకుడిగా చేరి రీడర్ గా, ప్రొఫెసర్ గా పదోన్నతి పొందాడు. 1973 నుంచి 1983 వరకు తెలుగు శాఖ అధ్యక్షులుగా కొనసాగాడు.1967 నుంచి 1974 వరకు వరంగల్ స్నాత కోత్తర కేంద్రంలో పనిచేసిన బిరుదరాజు రామరాజు 1983లో పదవి విరమణ పొందాడు.



దేవులపల్లి రమేశ్, సిద్దిపేట, నంగునూర్ 9963701294

తెలుగు జానపద గేయ సాహిత్యం పై పిహెచ్ డి చేసి ఆ రంగంలో ఎందరికో మార్గదర్శకుడయ్యాడు. జానపద సాహిత్య పరిశోధన దక్షిణ భారతదేశ భాషల్లో నే మొదటి పరిశోధనగా గుర్తింపు పొందింది. బిరుదు రాజు రామరాజు వందల కొద్ది జానపద గేయాలను, అనేక తాళపత్ర గ్రంథాలను, శిలాశాసులను సేకరించాడు. ప్రాచీన కావ్యాలను పరిష్కరించాడు. ఆంధ్రదేశంలోని యోగుల చరిత్రను సేకరించి పుస్తకాలను నిలవరించాడు. ఈయన చేసిన సాంస్కృతిక సేవగాను జాతీయా చార్య పదవి లభించింది. 2010 ఫిబ్రవరి 8న హైదరాబాదులో మరణించాడు. జానపద సాహిత్యాన్ని, అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన బిరుదు రాజు రామరాజు, తెలుగు జానపద సాహిత్యం అంటేనే బిరుదు రాజు రామరాజు అని చెప్పుకోవచ్చు.

**ఏప్రిల్ 16 బిరుదు రాజు రామరాజు శతజయంతి సందర్భంగా..**

# మే 14న మిస్ వరల్డ్ టీం రాక

### రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### సమన్వయంతో విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ములుగు జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవేలోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేటలోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐకేపీ సెంటర్ ల ద్వారా వడ్లు కొనుగోలు

### పెద్దమందడి మండల పరిధిలోని పలు గ్రామాల్లో

### ఇచ్చేయుచున్న ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

### మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్



పెద్దమందడి. ఏప్రిల్ 15. తీన్మార్ న్యూస్ వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ రాక.

నేడు అనగా: 16/04/2025 బుధవారం నాడు ఉదయం 9:30 అమ్మపల్లి, 10:30 అల్వాల (లేదా) జగత్ పల్లి, 11:00 మనిగిల్ల, 11:30 గత్ పల్లి, అల్వాల్, 12:00 చిన్న మందడి, 12:30 దొడగుంటపల్లి, వీరాయిపల్లి 1:00 భోజనం. 1:40 జంగామపల్లి లో మొదలగు కార్యక్రమాలు ప్రారంభించడానికి వస్తున్నారు. కావున పెద్దమందడి మండలం లోని మాజీ ఎంపీపీ లు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, అదేవిధంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. పత్రికా మిత్రులకు ఇదే మా ఆహ్వానం. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణ రెడ్డి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### సెంటర్ నిర్వాహకులను ఆదేశించిన అదనపు కలెక్టర్



జనగామ జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జనగామ మండలం పెంబర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఓపీఎంఎస్ లో వివరాలను నమోదు చేయాలన్నారు. తద్వారా రైతులకు సకాలంలో డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లో కేంద్రంలో ఉండరాదు అన్నారు. రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రిజిస్టర్లో నమోదు చేస్తూ ప్రతిరోజు తేమశాతం నమోదు చేయాలన్నారు. తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలన్నారు. అదరపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి సరస్వతి, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హథీరాం, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

## కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

### చలో సచివాలయం విజయవంతం చేయాలి



కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం కేయూ పార్ట్ టైం అధ్యాపకుల అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో కేయూ కాంటీన్ దగ్గర సమావేశం జరిగింది. ఈ నెల 17న జరిగే చలో సచివాలయం విజయవంతం చెయ్యటం కోసం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేయూ పార్ట్ టైం అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్. కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించడం జరిగినది. ఈ సమావేశంలో %+శీ. చీశీ% 21 నెంబర్ రద్దు చేస్తూ, ఉద్యోగ భద్రత, సర్వీస్ రెటిఫికేషన్, నియామకాల్లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీస్కు వెయిటేజీ ఇవ్వాలి. మిగతా విషయాలపై చర్చిచటం జరిగింది ఈ సమావేశములో వర్కింగ్ ప్రెసిడెంట్. డాక్టర్. వి.విజయకుమార్, అడ్వసీర్స్ %వీ. ఖ%. సుమంత్, డాక్టర్. ఓ. మోహన్. సీనియర్ అధ్యాపకులు, శ్రీకాంత్ యాదవ్, చారీ, మమతా, రజిత, విష్ణుసర్, రవి, రామజ్యోతి, వాణిశ్రీ, రజనికుమార్ సర్. దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# “జలం వినా జీవనం నాస్తి”

## నీరు లేకుండా ఏ జీవి కూడా బ్రతకజాలదు

నీరు లేకుండా ఏ జీవి కూడా బ్రతకజాలదు, అందుకనే “జలం వినా జీవనం నాస్తి” అంటారు. మనం నీటిని పొదుపుగా ఉపయోగిస్తే, ప్రతి నీటి చుక్క మన భవిష్యత్తు తరాలను కాపాడుతుంది. మనం నీటిని వృధా చేస్తే, మన భవిష్యత్తు తరాలు అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. పెరిగిపోతున్న నీటి ఎద్దడికి నిదర్శనం గత సంవత్సరం బెంగళూరులో జరిగిన తీవ్ర నీటి కొరత పరిస్థితులు. జనాభాకు తగినట్టు నీటి సరఫరా ఉండడంతో, కొన్నేళ్ళ క్రితం వరకు ప్రధాన నగరాల్లో నీటి కొరత అంత తీవ్రంగా ఉండేది కాదు. కానీ ఇప్పుడు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అత్యధికంగా భూగర్భ జలాల వినియోగం, పట్టణీకరణ మరియు పారిశ్రామికీకరణ కారణంగా యధేచ్ఛగా అటవీ నిర్మూలన వంటి అంశాలతో నీటి సమస్య మరింత తీవ్రమవుతోంది. పర్యావరణ అసమతుల్యత కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడడం, వర్షపు నీటి సంరక్షణ మరియు మెరుగైన సరస్సు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి సమస్య గణనీయంగా పెరిగింది. నీటి సమస్యను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై సుజల దీప్తికి బాటలు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. బాల్యం నుంచే నీటి పొదుపు జీవన శైలిలో ఒక భాగంగా మార్చాల్సి ఉంది. బెంగళూరు నీటి సంక్షోభాన్ని గట్టెక్కించేందుకు “రెయిన్ రీచ్” కార్యక్రమం ద్వారా పర్యావరణవేత్త హరిహరన్ చంద్రశేఖర్ చేపట్టిన చొరవ ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది.

**చాలా నగరాలలో ఏటా కురిసే వర్షపాతంలో దాదాపు 90 శాతం వృధా అవుతుంది. నగరాలలో సరస్సులు కనుమరుగవడం, వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా రోడ్ల నిర్మాణం చేపట్టడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. నగరాలలో కురిసే వర్షపునీరు డ్రైనేజీ గుండా నేరుగా నదుల్లోకి చేరడం వల్ల భూగర్భజలాల పునరుద్ధరణకు అవకాశం లేదు. నీటిని సంరక్షించడానికి మన జీవనశైలిలో మార్పులు అవసరమని భావించి, పిల్లలలో సరైన అవగాహన కల్పిస్తే తద్వారా నీటిని ఆదా చేయడం చిన్నప్పటి నుండే అలవాటుగా మారుతుందని పర్యావరణవేత్త డాక్టర్ హరిహరన్ చంద్రశేఖర్ పాఠశాల విద్యార్థులకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి “రెయిన్ రీచ్” కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

బెంగళూరు నీటి సంక్షోభం ప్రతి ఒక్కరికి ఒక గుణపాఠం వంటిది. నీటి సమస్యను అధిగమించడానికి పొదుపు మంత్రాన్ని జపించాల్సిందేనని రెయిన్ రీచ్ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పాఠశాలల్లో వర్షపు నీటిని సురక్షితమైన తాగునీటిగా మార్చడానికి వడపోత వ్యవస్థతో కూడిన వర్షపు నీటి సేకరణ (%=ఔఎ%) వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది కాకుండా, వర్షపాతాన్ని మరియు డేటా-లాగ్‌ను ఎలా కొలవాలో పిల్లలకు శిక్షణ ఇవ్వడం, వర్షపు నీరు శుద్ధి చేసే ప్రక్రియను అర్థం చేసుకోవడానికి పిల్లలకు సహాయపడే “రెయిన్ గేజ్” వాతావరణ స్టేషన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పిల్లలకు పూర్తి అవగాహన ఏర్పడేలా అనుభవం కలిగిన నిపుణులతో వారికి శిక్షణ ఇస్తారు. ప్రతి నెలా పిల్లలకు నీటి సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ, నీటి దుర్వినియోగంతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో అర్థమయ్యేలా, వ్యవస్థలను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో నేర్పిస్తారు. ఈ కార్యక్రమం ఫలితంగా బెంగళూరులోని 40 పాఠశాలలు ఇప్పటివరకు 34 మిలియన్ లీటర్ల నీటిని ఆదా చేయడం గర్వించదగిన విషయమే. విద్యార్థుల ఈ కృషిని స్ఫూర్తిగా తీసుకుని దీనిని ప్రతి ఒక్కరూ అలవర్చుకుంటే నీటికి డోకా ఉండదు.

**రెయిన్ రీచ్ సిస్టమ్ మాత్రమే కాదు, మిలియన్ వెల్స్ ఫర్ అనే సంస్థ కూడా బెంగళూరులో నీటి సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో కీలకమైన చొరవను చేపట్టింది. బెంగళూరు నీటి సరఫరా మరియు మురుగు నీటి పారుదల బోర్డుకు మద్దతుగా ఉన్న ఈ ప్రాజెక్ట్, సాంప్రదాయ బావి మైనింగ్ పద్ధతులను ఉపయోగించి నగరం అంతటా పది లక్షల లోతు బావులు నిర్మించడానికి ప్రయత్నిస్తోంది. బావి నిర్మాణం యొక్క పురాతన పద్ధతులను ఉ పయోగించడం ద్వారా, భూగర్భజల వనరులను సమర్థవంతంగా ఉ పయోగించడానికి ప్రయత్నిస్తుంది, 2025 నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిన మిలియన్ వెల్స్ ఫర్ బెంగళూరు ప్రాజెక్ట్ బెంగళూరుకు నీటి భద్రతను నిర్ధారించే దిశగా ప్రయత్నిస్తోంది.**



వ్యాసకర్త : కోట దామోదర్
మొబైల్: 9391480475

బెంగళూరు మాదిరిగానే హైదరాబాద్ లో కూడా నీటి సంక్షోభం ఏర్పడే అవకాశం లేకపోలేదు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడానికి ఎన్నో కారణాలున్నప్పటికీ, అధిక నీటి వినియోగంతో పాటు వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకింపచేయడంలో నగర వాసులు విఫలం కావడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. అయితే వర్షం నీటిని భూమిలోకి ఇంకింపచేయడంలో నగరవాసుల అలసత్వం ఒక కారణమైతే, ఈ అంశంపై ప్రభుత్వం తగిన ఆసక్తిని చూపకపోవడం మరో కారణం. ప్రతిచోటా సిసి రోడ్ల నిర్మాణం కారణంగా నగరంలో ఏటా కురిసే వర్షం నీరు భూమిలోకి ఇంకే అవకాశం చాలా తక్కువ. వర్షం నీరు భూమిలోకి ఇంకాలంటే అందుకు ఇంకుడు గుంత ద్వారానే సాధ్యం అని గ్రహించి మొదటిసారిగా ఇంకుడు గుంతల ఆలోచన ద్వారా జలయజ్ఞానికి శ్రీకారం చుట్టి వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపచేసిన వ్యక్తి బాకారం వద్ద గల పద్మశాలి కాలనీ వాస్తవ్యులు రాజాపేట ఆంజనేయులు. 1997లో ఒకసారి ఆయన అధికారిక పనుల నిమిత్తం గుజరాత్ లోని రాజ్ కోట్ సందర్శించిన సందర్భంగా అక్కడ కొందరు స్త్రీలు రోజంతా తలపై బిందెలు పెట్టుకుని నీళ్లు మోసే దృశ్యం ఆయనకు తీవ్ర బాధ కలిగించింది. అంతేకాక అప్పటికే తమ కాలనీలో కూడా భూగర్భ జలాలు తగ్గి నీటి ఎద్దడి ఏర్పడి ట్యాంకర్లపై ఆధారపడవలసి రావడంతో ఆయన మస్తిష్కంలో మొదటి సారి “ఇంకుడు గుంతల” ద్వారా జలయజ్ఞం చేపట్టాలనే సంకల్పానికి బీజం పడింది. వెంటనే ఆయన తమ కాలనీలోని భావసారూప్యత గల ఐదుగురు మిత్రులతో కలిసి 31 జూలై 1997 న ప్రయోగాత్మకంగా పూర్తి శాస్త్రీయ ప్రమాణాలతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేశారు. తొలి ప్రయత్నంలోనే ఆంజనేయులు శ్రమ ఫలించి భూగర్భజల మట్టం పెరగడంతో కాలనీలోని మిగతా వారు కూడా ఆయన సారధ్యంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని ఉపశమనం పొందారు. భూగర్భ జలాలు పెరగడానికి, నీటి ఎద్దడి నివారణకు ఇంకుడు గుంత తప్పనిసరని నిరూపించిన రాజాపేట ఆంజనేయులు ఇంకుడు గుంత ఆలోచనను ప్రతి ఒక్కరూ పాటిస్తే నగరంలో నీటి చింత ఉండబోదు.

**తమిళనాడు రాష్ట్రానికి చెందిన మాజీ IAS అధికారిణి శాంతా షీలా నాయర్ యొక్క వ్యూహాత్మక ప్రణాళిక మరియు విధాన రూపకల్పన నైపుణ్యం వల్ల చెన్నై తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దోహదపడింది. 2001లో ఆమె తమిళనాడు బోర్డు కార్యదర్శిగా ఉన్నప్పుడు తీవ్రమైన కరువు ఏర్పడింది. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత వర్షపు నీటి సంరక్షణ ప్రాజెక్టును ప్రారంభించి, మొత్తం బాధ్యతను ఆమెకు అప్పగించారు. ఆ తర్వాత ఆమె అన్ని భవనాల్లో వర్షపు నీటి సంరక్షణను తప్పనిసరి చేస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. నాయర్ సూచనమేరకు చెన్నైలోని ప్రజలందరూ ఇంటి అవసరాల కోసం ప్రత్యేక ట్యాంకులు మరియు పైపులను ఏర్పాటు చేసుకొని వర్షపు నీటి సంరక్షణకు పూర్తి మద్దతు ఇచ్చారు. ఈ చొరవ నీటి సంక్షోభాన్ని తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నగరంలో స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులకు ఒక ఉదాహరణగా నిలిచింది.**

నీటి కొరత పరిస్థితులు మరింత తీవ్రరూపందాల్చకముందే దిద్దుబాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు వృధా నీటిని ఒడిసి పట్టేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతల నిర్మాణం మరియు నిర్వహణ ఒక ఉద్యమంలా చేపడితే, భవిష్యత్తులో నీటి సమస్య ఉండదు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

పెద్దమందడి ఏప్రిల్ 15 ( తీన్మార్ న్యూస్) పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి నాలుగు వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీభూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి రామ ప్రజల సహకారంతో దేవాలయం యొక్క నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో కళ్యాణోత్సవంతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు, భజనలు భక్తి శ్రద్ధలతో కొనసాగించారు. స్వామివారికి అందుబాటులో ఉన్న గ్రామాలు మోజర్ల, అమ్మపల్లి, గట్ల ఖానాపురం, ప్రజలు తరలి రావడంతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి మొదటి సంవత్సరం దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంకు విగ్రహాలకు ఊరేగింపు కోసం విగ్రహాలను అందించిన ప్రతి ఒక్కదాతను స్వామివారి కృప ఉండాలని అలాగే స్వామివారిని దర్శించుకునే భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఉంటాయని దేవాలయ పూజారి శ్రీకాంత్, నాగేష్ బుచ్చి లింగం, అన్నారు. అదేవిధంగా స్వామివారిని ఉగాది పండుగ సందర్భంగా కూడ రైతులు పంటలు వచ్చే సమయంలో వారికి ఎద్దుల ను పూజించి అదేవిధంగా రైతులకు ఉపయోగపడే ట్రాక్టర్లను కూడ ఊరేగింపుగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి స్వామివారి ఆలయం వరకు రథయాత్రగా ప్రారంభించి స్వామివారిని కొలుస్తారు. భక్తుల కోరికలను తీర్చే స్వామిగా పూర్వం నుండి భక్తులు ఉన్నారు. మద్దిగట్ల వెంకటేశ్వర స్వామికి సేవలందించిన హిందు వాహిని కమీటీ సభ్యులకు, భజన మండలి సభ్యులకు ఆలయ కమీటీ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.





## బీసీ భవనం కేటాయించాలని బీసీ కుల సంఘాల విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన యెన్నం.

దేవరకద్ర ప్రతినిధి,ఏప్రిల్15(తీన్మార్ న్యూస్) : పాలమూరు జిల్లాలో 65 శాతం బీసీలు ఉన్నందున బీసీ సంఘాలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సమావేశాలు పెట్టుకునేందుకు, ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించుకునేందుకు తమ బీసీ కుల సంఘాలకు ప్రత్యేక బీసీ భవన్ కేటాయించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి బిసి కుల సంఘాలు,ప్రజా సంఘాలు వినతి పత్రం అందజేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు ఎక్కడ ప్రత్యేక బీసీ భవన్ లేదని,కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో బీసీల పట్ల చొరవచూపి బీసీ భవనం కేటాయించినట్లయితే రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ జిల్లా పేరు చిరస్థాయిగా ఉండటమే కాకుండా బీసీల అభిమానం చురగొనేందుకు అవకాశం ఉందన్నారు.బీసీలు వివిధ కార్యక్రమాలు సొంత డబ్బులతో పెట్టి నిర్వహిస్తున్నారు.కాబట్టి ఒక బీసీ భవన్ ఉంటే ఇటువంటి ఖర్చులు తగ్గించుకొని సంఘాల అభివృద్ధికి తాము ఖర్చు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు..ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బీసీ సంఘాల విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించి త్వరలో జిల్లా కేంద్రంలో బీసీ భవన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం సంతోషదాయకామని బీసీ సంఘాల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘాల ప్రతినిధులు మోడల శ్రీనివాస్ సాగర్,సారంగీ లక్ష్మి కాంత్,బుగ్గన్న,రామచంద్రయ్య, చిట్యాల రాములు,వడ్డెర చంద్రయ్య,పురుషోత్తం, అశ్విని సత్యం,డి కృష్ణ,నాగప్ప, చంద్రశేఖర్,మల్లేష్,నగేష్,పాలమూరు కృష్ణయ్య సత్యం, ఆశన్న ముదిరాజ్,మ్యాదరి రాములు,తాయప్ప ముదిరాజ్ ,పాలకొండ గోవర్ధన్, ఆశన్న,సత్యనారాయణ సాగర్,కన్నా,కొంకతి రాములు,సతీష్,డి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కెమెరాలు ఏర్పాటు చేసుకుందాం..!!

### దొంగలను పట్టుకుందాం..!!

### పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్



పెద్దమందడి ఏప్రిల్ 15 తీన్మార్ న్యూస్: పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో నేడు సాయంత్రం సిసి కెమెరాల ఏర్పాటుపై,సైబర్ నేరాలపై అవగాహన ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన ఏమైనా దొంగతనం జరిగినచో తొందరగా పట్టుకునే అవకాశం ఉంటుంది.ఏమైనా అనుమానం ఉన్నచో గుర్తు తెలియని వ్యక్తులను దొంగలను పట్టుకోడానికి ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని పనిచేయని సి సి కెమెరాలను గ్రామ సభలో ప్రజా ప్రతినిధులతో అందరితో మాట్లాడి వెలుగులోకి తీసుకొద్దాం ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి లు అడుగుతే ఎవరికి చెప్పవద్దని అదేవిధంగా ఎండాకాలం కాబట్టి ఆరు బయట పడుకున్నప్పుడు ఇంటికి తాళాలు వేసి పడుకోవాలి ఎవరైనా అనుమానస్పదంగా ఊర్లో తిరిగితే 100 డయల్ కాల్ చేయాలని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఉద్యోగాలకు దరఖాస్తులుఆహ్వానం

### భారత వాయిసేన అగ్ని వీర్ వాయు ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 15 (తీన్మార్ న్యూస్): భారత వాయుసేన అవివాహిత మహిళ, పురుష అభ్యర్థులకు అగ్ని వీర్ వాయు (మ్యూజియన్) ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భారత వైమానిక అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను వివిధ భారతీయ శాస్త్రీయ వాయిద్యాల్లోని ఏదైనా ఒక దాంట్లో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని గుర్తింపు పొందిన పాఠశాల/ బోర్డు నుంచి మెట్రిక్యులేషన్ లేదా టెన్త్ ఉత్తీర్ణత లేదా తత్సమానవిద్యార్హత ఉ ండాలని, నిర్దిష్ట శారీరక, ఆరోగ్య, వైద్య ప్రమాణాలు మ్యూజికల్, ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ ఉండాలని వైద్య పరికరం వాయించడంలో ప్రావీణ్యం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. పురుష అభ్యర్థులు 162 సెంటీమీటర్లు, మహిళా అభ్యర్థులకు 152 సెంటీమీటర్ల కనీస ఎత్తు ఉ ండాలన్నారు. 01-01-2005 నుంచి




01-07-2008 మధ్య జన్మించిన అభ్యర్థులు అర్హులన్నారు. మొదటి ఏడాది రూ.30,000, రెండో ఏడాది రూ.33,000, మూడో ఏడాది 36,500 నాలుగో ఏడాది రూ.40,000 గా జీతం ఉంటుందన్నారు. మ్యూజిక్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ఇంగ్లీష్ ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఇందుకోసం తేదీ 21.04.2025 నుండి 11.05.2025 వరకు నిర్వహించే ర్యాలీలో అగ్ని వీర్ వాయు https://agnipathvayu.cdac.in/AV వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని అడ్మిట్ కార్డులు పొందాలని, అడ్మిట్ కార్డు ఉన్నవారు మాత్రమే ర్యాలీ లో పాల్గొనుటకు అర్హులని అన్నారు. అగ్ని వీర్ వాయు (మ్యూజిషియన్) ఉద్యోగాలకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్దులకు మాత్రమే జూన్ 10 నుండి జూన్ 18 వరకు ర్యాలీ ఉంటుందని అన్నారు. అభ్యర్థులు 2 ఏ ఎస్ సీ/ఓ రేస్ కోర్స్ క్యాంపు, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ న్యూ ఢిల్లీ 7 ఏఎస్సీ, నెం.1కబ్బన్ రోడ్, బెంగుళూరు (కర్ణాటక) లో జరిగే ర్యాలీ వేదికలో పాల్గొనాలని అన్నారు.

# ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

## ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి





**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** దేశ రాజధానిలో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయిలో ఉండటంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మళ్లాలలని ఆయన సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రజలు కూడా బాధ్యతగా ముందుకు రావాలన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణాలు కాబట్టి వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమన్నారు. మనం దాదాపు రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటు-న్నామని.. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలు వినియోగించాల్సిన సమయం వచ్చిందన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకువెళ్తున్న భారత్ రవాణా, విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టిపెడుతోందన్నారు. దిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు చేయడం ఖాయమని అన్నారు. కాలుష్యం విషయంలో దిల్లీ, ముంబయి రెడ్‌జోన్‌లో ఉన్నాయని తెలిపారు. దిల్లీలో పరిస్థితి ఇలాగే కొనసాగితే అక్కడి ప్రజల ఆయుర్దాయం 10 ఏళ్లకు తగ్గుతుందని.. వైద్య పరిశోధనను ఉటంకిస్తూ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొని శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆర్థిక వ్యవస్థకు ఏవిధంగా ప్రాధాన్యం ఇస్తామో అలాగే పర్యావరణాన్ని కూడా ముఖ్యమైన విషయాల్లో ఒకటిగా పరిగణించాలన్నారు. కాలుష్యాన్ని ఎదు-ర్కోవడానికి రహదారుల మౌలిక సదుపాయాల కల్పన కూడా ఓ పరిష్కారంగా పని చేస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12 శాతం లోపు ఉంటే మన ఖర్చులు 16శాతం వరకు ఉన్నాయని.. 2026 చివరి నాటికి వాటిని సింగిల్ డిజిట్‌కు తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ ఎయిర్ కాలుష్యంపై రూపొందించిన 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ- రిపోర్ట్ 2024' నివేదిక ఇటీవల విడుదలైంది. దీని ప్రకారం.. ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 13 భారత్‌లోనే ఉన్నాయి. అస్సాంలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానాల్లో దిల్లీ, ఇతర నగరాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఈ కాలుష్యం వల్ల అక్కడి ప్రజల ఆయుర్దాయం దాదాపు 5.2 సంవత్సరాలు తగ్గినట్లు అంచనా వేసింది. 2009 నుంచి 2019 వరకు భారత్‌లో ప్రతి ఏడాది కాలుష్య సంబంధిత వ్యాధుల వల్ల దాదాపు 1.5 మిలియన్ల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నట్లు- గతేడాది విడుదలైన లాన్సెట్ ఎ÷-లానెటరీ హెల్త్ అధ్యయనం పేర్కొంది. దీని ఆధారంగా గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఆధారపడాల్సి ఉందన్నారు.



# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం!

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు.. ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగుతుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్దానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్దం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదు-ర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్దాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్దం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# విస్తారంగా వర్షాలు

## వాతావరణ శాఖ తీపి కబురు



**న్యూఢిల్లీ, ఏప్రిల్15 :** దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు- వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు- 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది. నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీ-వల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావం-ణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటు-న్నారు.



# వేసవి దాహార్తి కోసం చలివేంద్రాలు

## మంత్రి సీతక్క ఆదేశాలతో పలు చోట్ల ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 15:** వేసవి దాహాన్ని తీర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాలు, మండల కేంద్రాల్లో భారీ సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 8,090 చలివేంద్రాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. వేసవి కాలంలో పనుల నిమిత్తం బయటకు వచ్చే ప్రజలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ చర్యలు చేపట్టబడ్డాయి. మంత్రి సీతక్క స్పష్టమైన ఆదేశాలతో పీఆర్‌ఆర్‌డీ అధికారులు గ్రామాల నుంచీ రద్దీ ప్రాంతాల వరకు ప్రతి చోట చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు విరివిగా ఈ సేవలను వినియోగించుకుంటుండగా, మంత్రి సీతక్క విస్తృతంగా చలివేంద్రాల ఏర్పాటుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే, కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా పీఆర్‌ఆర్‌డీ శాఖ ముందస్తుగా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలోని 31 జిల్లాల కలెక్టర్లకు ఒక్కో జిల్లాకు రూ. కోటి చొప్పున పీఆర్‌ఆర్‌డీ సొంత నిధుల నుండి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి. ఈ నిధులను అత్యవసర తాగునీటి అవసరాల కోసం ఖర్చు చేయాలని, మిషన్ భగీరథ నుండి నీరు అందని సందర్భాల్లో ప్రజలకు సమస్యలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఫైనాన్స్ శాఖ నుండి ప్రత్యేక నిధుల మంజూరుపై అనుమతులు ఇచ్చినప్పటికీ, వాస్తవంగా నిధుల విడుదల జరగలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం పీఆర్‌ఆర్‌డీ సొంత నిధుల ఆధారంగా తక్షణ అవసరాలను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ వేసవిలో గ్రామీణ ప్రజలకు తాగునీటిలో ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పీఆర్‌ఆర్‌డీ స్పష్టం చేసింది.

# రేషన్ బియ్యం ప్లాస్టిక్ బియ్యం కాదు

## అసత్య ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసులు

### జనగామపౌర సరఫరాల శాఖ అధికారి సరస్వతి



జనగామ, ఏప్రిల్ 15

రేషన్ షాపుల్లో పంపిణీ చేసే సన్న బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం కలుపుతున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జనగామ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సరస్వతి మంగళవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురిచేసి సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది స్వార్ధపరులు ప్రభుత్వం చేసే మంచి పనులు చూసి ఓర్చుకోలేక ప్రభుత్వసామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా లోని తిలక్ నగర్ లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని ఫేస్ బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కొన్ని వీడియోలు ప్రచారం చేశారని, దీని పై స్పందించి జిల్లా పౌర సరఫరాల శాఖ స్పందించి తిలక్ నగర్ ప్రాంతంలోని ఎక్కడ ఎటువంటి ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని తప్పుడు ప్రచారం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిసినది. కాబట్టి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో తప్పుడు వీడియోలను సామాజిక మాద్యాలలో ప్రచారం చేసినయెడల సంబంధిత వ్యక్తులపై వాటికి సంబంధించిన గ్రూపు అడ్మిన్ లపై, అకౌంట్ హెూల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆమె హెచ్చరించారు .

ఈ మేరకు జనగామ జిల్లా పౌర సరఫరాల అధికారి బి ఎన్ సరస్వతి మాట్లాడుతూ

సన్న బియ్యం పథకంపై ప్రజలలో ఆందోళన సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ కేసులు నమోదు అవుతాయని ఆమె పేర్కొన్నారు.



# వాట్ ఏ మ్యాచ్

- స్వల్ప స్కోర్ ను కాపాడుకున్న పంజాబ్
- 16 పరుగుల తేడాతో కేకేఆర్ పై విజయం
- నాలుగు వికెట్లతో రాణించిన స్పిన్నర్ చాహల్
- ఐపీఎల్ హిస్టరీలోనే గూస్ బంప్స్ తెప్పించిన గేమ్

ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ అత్యల్ప స్కోరును కాపాడుకుంది. మంగళవారం ముల్లన్‌పూర్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ స్టేడియంలో పంజాబ్ బ్యాటింగ్ ఎంచుకుని 111 పరుగులు మాత్రమే చేయగలిగింది. సమాధానంగా కేకేఆర్ 95 పరుగులకు ఆలౌట్ అయింది. పంజాబ్‌కు చెందిన యుజ్వేంద్ర చాహల్ 4 వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఘోర పరాజయం ఎదురైంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌ని కేకేఆర్ ఎప్పటికీ మర్చిపోలేదు. కేకేఆర్ లక్ష్యం కేవలం 112 పరుగులే. పంజాబ్ కింగ్స్ స్పిన్నర్లు యుజ్వేంద్ర చాహల్, మార్కో జాన్సెన్ ముందు కేకేఆర్ జట్టు నిలబడలేకపోయింది. 112 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేకేఆర్ జట్టు కేవలం 95 పరుగులకే కుప్పకూలింది. కేకేఆర్‌కు భారీ షాక్ యుజ్వేంద్ర చాహల్ అందించాడు. అతను 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్ కూడా కేవలం 17 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. బార్ట్‌లెట్, అర్ష్‌దీప్, గ్లెన్ మాక్స్‌వెల్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కేకేఆర్‌పై 111 పరుగుల స్కోరును కాపాడుకుని పంజాబ్ కింగ్స్ చరిత్ర సృష్టించింది. ఐపీఎల్‌లో అత్యల్ప స్కోరును డిఫెండ్ చేసిన జట్టుగా నిలిచింది.

**ఈ మ్యాచ్‌లో కోల్‌కతా జట్టుకు ఏం జరిగింది?**

కోల్‌కతా జట్టు ముందు ఉన్న టార్గెట్ చాలా చిన్నది. అయితే, ముల్లన్‌పూర్ పిచ్ అంత సులభం కాదు. కేకేఆర్ ఓపెనర్లు 2 ఓవర్లలోపే ఔట్ అయ్యారు. మొదట నరైన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత డి కాక్ ఔటయ్యాడు. ఆ తరువాత, అంగ్క్రిష్ రఘువంశీ, కెప్టెన్ రహానే ఇన్నింగ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఇద్దరూ కేకేఆర్‌ను యాభై పరుగులు దాటించారు. ఈ క్రమంలో పంజాబ్ జట్టు ఓడిపోతుందని అనిపించింది. కానీ, ఆ సమయంలోనే యుజ్వేంద్ర చాహల్ ఓ అద్భుతం చేశాడు. చాహల్ మొదట కోల్‌కతా కెప్టెన్ అజింక్య రహానెను ఎల్‌బీడబ్ల్యుగా అవుట్ చేశాడు. ఆ తరువాత, అంగ్క్రిష్ రఘువంశీ కూడా చాహల్ బాధితుడు అయ్యాడు. 28 బంతుల్లో 37 పరుగులు చేసి ఔటయ్యాడు. గ్లెన్ మాక్స్వెల్ వెంకటేష్ అయ్యర్‌ను అవుట్ చేసి మొత్తం మ్యాచ్‌కు తెరదించారు. 12వ ఓవర్లో చాహల్ వరుసగా రెండు బంతుల్లో రెండు వికెట్లు తీసి కేకేఆర్‌కు బిగ్ షాక్ ఇచ్చాడు. మొదట అతను రింకు సింగ్‌ను స్టంపౌట్ చేశాడు. తర్వాతి బంతికే అతను రమణ్‌దీప్ సింగ్ వికెట్ తీసుకున్నాడు. అతనికి మార్కో జాన్సన్, అర్ష్‌దీప్ సింగ్ నుంచి కూడా మంచి మద్దతు లభించింది. చాహల్ తన చివరి ఓవర్లో రస్సెల్‌ను 16 పరుగులు చేయగా, అర్ష్‌దీప్ వైభవ్ అరోరాను, మార్కో జాన్సెన్ రస్సెల్‌ను అవుట్ చేసి పంజాబ్‌కు అద్భుత విజయాన్ని అందించాడు.

**పంజాబ్ బ్యాటింగ్ విఫలం..**

పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ కూడా విఫలమైంది. ప్రియాంష్ ఆర్య 12 బంతుల్లో 22 పరుగులు, ప్రభ్‌సిమ్రాన్ 15 బంతుల్లో 30 పరుగులు చేసి జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, ఆ తర్వాత పంజాబ్‌కు బ్యాడ్ టైమ్ మొదలైంది. హర్షిత్ రాణా పంజాబ్ టాప్ 3 బ్యాట్స్‌మెన్‌లతో వ్యవహరించాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 0 పరుగులతో ఔటయ్యాడు. జోష్ ఇంగ్లిస్ కేవలం 2 పరుగులు మాత్రమే చేయగలిగాడు. నెహాల్ వాధేరా 10 పరుగులు చేయగా, మాక్స్వెల్ మళ్ళీ విఫలమయ్యాడు. కేవలం 7 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇంపాక్ట్ ప్లేయర్ సూర్యాంష్ షెడ్జ్ 4 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. శశాంక్ సింగ్ 18 పరుగులు, బార్ట్‌లెట్ 11 పరుగులు చేసి జట్టును 111 పరుగులకు చేర్చారు. ఈ స్కోరు చిన్నదే అయినప్పటికీ పంజాబ్ బౌలర్లు అద్భుతంగా రాణించి



## 11ఏళ్ల రికార్డ్

# బ్రేక్ చేసిన ధోనీ



2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్?లో చెన్నై నెగ్గింది. లఖ్?నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్‌ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్?లో 7వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్‌తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్? నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై మ్యాచ్ లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్?లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో దిల్లీ క్యాపిటల్స్?తో మ్యాచ్?లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

# చెన్నై, సన్ రైజర్స్ జట్లలో మార్పులు

చెన్నై సూపర్ కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో ముంబైకి చెందిన ఆయుష్ మాత్రేను జట్టులోకి తీసుకుంది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ సందర్భంగా కుడి మోచేయికి గాయం అయింది. ఆ తర్వాత రెండు మ్యాచ్ లు ఆడిన రుతురాజ్.. చిన్నపాటి ఫ్రాక్చర్ మోచేయిలో ఉందని తేలడంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్ లో ఘోర పరాజయం పాలైన చెన్నై.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుత విజయం సాధించింది. దీంతో వరుసగా ఐదు మ్యాచ్ ల్లో ఎదురైన పరజాయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది. మాత్రేను రూ.30 లక్షలకు సీఎస్కే కొనుగోలు చేసింది. దేశవాళీల్లో 9 ఫస్ట్ క్లాస్ గేమ్ లు , 7 లిస్ట్ ఏ గేమ్ లను ముంబై ఆడాడు. ఓవరాల్ గా 962 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మకు బిగ్ ఫ్యాన్ అయిన మాత్రే.. ఇక నుంచి ధోనీ కెప్టెన్సీ లో ఆడనున్నాడు. చెన్నై తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ఈనెల 20న ముంబైలో ఆడుతుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా తన జట్టులో ఒక మార్పు చేసింది. గాయం కారణంగా ఆడమ్ జంపా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో కేవలం రెండు మ్యాచ్ లు ఆడి, అంతంతమాత్రంగానే రాణించాడు. జీషాన్ అన్సారీ స్పిన్నర్ గా రాణించడంతో జంపా దాదాపుగా పెవిలియన్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో స్మరణ్ రవిచంద్రన్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకుంది. తనను రూ.30 లక్షలతో ఒప్పందం చేసుకుంది. ఈ సీజన్ మొత్తానికి తను సన్ తో ఆడనున్నాడు. కర్ణాటకకు చెందిన స్మరణ్ రవిచంద్రన్.. దేశవాళీల్లో 7 ఫస్ట్ క్లాస్ గేమ్ లు, 10 లిస్ట్ ఏ మ్యాచ్ లు ఆడి 1100కు పైగా పరుగులు సాధించాడు. ఓవరాల్ గా స్పిన్నర్ స్థానంలో బ్యాటర్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకున్నట్లయింది. ఇప్పటికే ఫియర్లెస్ బ్యాటింగ్ పవర్ తో నిండిన ఆరెంజ్ ఆర్మీలో స్మరణ్ కు అవకాశం దక్కడం కాస్త కష్టమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# భారత్- బంగ్లాదేశ్ మధ్య వన్డే సిరీస్

## షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ

టీమ్ఇండియా ప్లేయర్లంతా ప్రస్తుతం ఐపీఎల్‌లో బిజీగా ఉన్నారు. మరో నెల రోజుల పాటు ఫ్రాంచైజీ లీగ్‌లోనే మన ఆటగాళ్లు ఉర్రూతలూగించనున్నారు. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత భారత్ ఆయా దేశాలతో మూడు ఫార్మాట్ల క్రికెట్ ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆగస్టులో బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఈ టూర్‌లో వైట్ బాల్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ తాజాగా ఈ పర్యటన షెడ్యూల్ ప్రకటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య బంగ్లాదేశ్‌తో టీమ్ఇండియా వన్డే, టీ20 సిరీస్‌ల్లో ఆడనుంది. కాగా, ఇరు దేశాల మధ్య సిరీస్ ఆగస్టు 17న ప్రారంభమై 31న ముగియనుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు మ్యాచ్?ల టీ20 సిరీస్?లో భారత్ పోటీపడనుంది. అయితే ఇంగ్లాండ్ పర్యటన తర్వాత ఈ సిరీస్?లకు జట్లను ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత్ జట్టు ఇంగ్లాండ్? పయనమవ్వనుంది. జూన్?లో ప్రారంభం కానున్న ఈ పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ ఆగస్టు 4న ముగుస్తుంది. ఈ సిరీస్ తర్వాత టీమ్ఇండియా బంగ్లాదేశ్?లో పర్యటించనుంది. ఇదే ఏడాది అక్టోబర్?, నవంబర్, డిసెంబర్?లో టీమ్ఇండియా వరుసగా వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లతో మూడు ఫార్మట్ల సిరీస్?లో తలపడనుంది.

**భారత్- బంగ్లాదేశ్ వన్డే, టీ20 షెడ్యూల్**


తొలి వన్డే - ఆగస్టు 17 (మీర్పూర్)
రెండో వన్డే - ఆగస్టు 20 (మీర్పూర్)
మూడో వన్డే - ఆగస్టు 23 (చిట్టగాంగ్)
భారత్- బంగ్లాదేశ్ టీ20 షెడ్యూల్
తొలి టీ20:ఆగస్టు 26 (చిట్టగాంగ్)
రెండో టీ20: ఆగస్టు 29 (మీర్పూర్)
మూడో టీ20:ఆగస్టు 31 (మీర్పూర్)

**భారత్- ఇంగ్లాండ్ టెస్టు షెడ్యూల్**

తొలి టెస్టు:జూన్ 20 నుంచి 24
రెండో టెస్టు:జులై 02 నుంచి -06
మూడో టెస్టు:జులై 10 నుంచి- 14
నాలుగో టెస్టు:జులై 23 నుంచి- 27
ఐదో టెస్టు:జులై 31 నుంచి- ఆగస్టు 4

# మొదటి మ్యాచ్‌లో ఆకట్టుకున్న షేక్ రషీద్

చెన్నై సూపర్ కింగ్స్ 20 ఏళ్ల షేక్ రషీద్ కు అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు వరుస ఓటములతో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతున్న చెన్నైకు తురుపుముక్కలా దొరికాడు రషీద్. నిలకడైన, విధ్వంసకర ఓపెనింగ్ లేక చెన్నై ఇబ్బందిపడుతూ వచ్చింది. రషీద్ రావడం, కెప్టెన్సీ మార్పుతో జట్టులో కూడా చాలా ఛేంజ్ వచ్చింది. ఇన్నాళ్లు ఫ్యాన్స్ ఏది మిస్ అయ్యారో అది ఇప్పుడు జట్టులో కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో షేక్ రషీద్ దుమ్మురేపాడు. చెన్నై విజయానికి కావాల్సిన రాబట్టడంలో లక్ష్యం దిశగా వెళ్లడానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్రతో కలిసి చాలా కాలం తర్వాత చెన్నై జట్టు తరఫున మంచి భాగస్వామ్యం నెలకొల్పాడు. డిఫెన్సివ్ మోడ్‌లో ఆడుతున్న జట్టులో ఎదురు దాడితో ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇప్పటి వరకు రకరక ప్రయోగాలు చేసిన చెన్నై జట్టు ఇప్పుడు అసలైన ఆటగాడికి అవకాశం ఇచ్చిందని ఫ్యాన్స్ అంటున్నారు. మొదటి మ్యాచ్‌లో ఓపెనింగ్ దిగిన షేక్ రషీద్... 19 బంతులు ఆడి 27 పరుగులు చేశారు. అతని స్ట్రైక్ రేట్ 142. ఇందులో ఆరు ఫోర్లు కొట్టాడు. చూడచక్కని ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి నికోలస్ పూరన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు ఓ క్యాచ్ కూడా పట్టాడు. మంచి ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. షేక్ రషీద్ జీవిత కథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ యువ క్రికెటర్ పేదరికం, ఆర్థిక సమస్యలను ఎదుర్కొని లోకి అడుగుపెట్టాడు. 24 సెప్టెంబర్ 2004న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జన్మించాడు. తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌ను హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రారంభించాడు. మొదటి సారిగా 2022 అండర్-19 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. దీంతో తొలిసారి క్రీడా ప్రపంచానికి షేక్ రషీద్ పరిచయమయ్యాడు. రావడంతోనే జట్టు వైస్-కెప్టెన్‌గా ఎంపికవ్వడం అందర్నీ ఆశ్చర్యపరిచింది.



# రిషభ్ పంత్‌పై విమర్శలు

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో రిషభ్ పంత్ చెత్త కెప్టెన్సీ లక్నో కొంపముంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్ మార్పుల విషయంలో పంత్ ఘోర తప్పిదం చేశాడు. అద్భుతంగా బౌలింగ్ చేసిన రవి బిష్ణోయ్‌ను సరిగ్గా వాడుకోలేకపోయాడు. చివరి నాలుగు ఓవర్లలో చెన్నై సూపర్ కింగ్స్ విజయానికి 44 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో ఉన్న శివమ్ దూబే జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించాడు. దాంతో లక్నో విజయం ఖాయమనుకున్నారు. కానీ 17వ ఓవర్‌లో రవి బిష్ణోయ్‌తో కాకుండా శార్దూల్ ఠాకూర్‌తో వేయించి రిషభ్ పంత్ మూల్యం చెల్లించుకున్నాడు. ఈ ఓవర్‌లో ధోనీ వరుసగా రెండు బౌండరీలు బాది మూమెంటమ్‌ను తమవైపు తిప్పుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందే డ్యూ కారణంగా రెండో బాల్ తీసుకొచ్చారు. ఆ సమయంలో స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి ఉంటే లక్నోకు ఫలితం దక్కేది. ఆ సమయంలో కామెంటేటర్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముంబై-ఢిల్లీ మ్యాచ్‌లో సెకండ్ బాల్ రాగానే కర్ణ్ శర్మతో బౌలింగ్ చేయించాలని రోహిత్ శర్మ సూచించాడు. బంతిని అందుకున్న కర్ణ్ శర్మ వికెట్ తీసి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. కానీ పంత్ మాత్రం శివమ్ దూబే.. స్పిన్నర్లపై అటాక్ చేస్తాడని భావించి పేసర్లకు బంతి ఇచ్చి మూల్యం చెల్లించుకున్నాడు. అప్పటి వరకు దూబే తీవ్రంగా తడబడ్డాడు. ఆ ఓవర్‌ను రవి బిష్ణోయ్‌తో వేసి ఉంటే కచ్చితంగా వికెట్ లభించేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ధోనీ.. స్పిన్నర్ అయిన సునీల్ నరైన్ బౌలింగ్‌లో ఔటయ్యాడని గుర్తు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ధోనీ పేస్ బౌలింగ్‌ను ఆడినట్లు స్పిన్ ఆడలేకపోతున్నాడని కామెంట్ చేస్తున్నారు.

# అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానా



ముంబై ఇండియన్స్ చేతిలో ఆదివారం జరిగిన మ్యాచ్ లో ఓడిపోయి నిరాశలో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ పై రూ.12 లక్షల జరిమానాను బీసీసీఐ విధించింది. మ్యాచ్ లో స్లో ఓవర్ రేట్ మెయింటేన్ చేసినందుకుగాను, అతడిపై కొరడా ఝుళిపించింది. ఈ సీజన్ లో ఢిల్లికిది తొలి తప్పే కాబట్టి, జరిమానాను విధిస్తున్నట్లు పేర్కొంది. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని ఆర్టికల్ 2.22ను అతిక్రమించినందుకుగాను ఢిల్లీ కెప్టెన్ కు ఈ శిక్ష పడింది. ఇక నాలుగు వరుస విజయాలతో జోరుమీదున్న ఢిల్లీకి ఒరిజినల్ సొంతగడ్డ అయిన ఢిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో బ్రేక్ పడింది. ఈమ్యాచ్ లో 12 పరుగుల తేడాతో ముంబై చేతిలో ఓడిపోయింది. దీంతో ఈ సీజన్ లో తొలి ఓటమిని ఢిల్లీ మూటగట్టుకుంది. నిజానికి ప్రత్యామ్నాయ సొంతగడ్డ అయిన విశాఖ పట్నంలో ఆడిన రెండు మ్యాచ్ లు గెలిచిన ఢిల్లీ.. అరుణ్ జైట్లీ స్టేడియంలో మాత్రం ఓడిపోయింది.

# పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో విరాట్ క్రేజ్

భారత దిగ్గట బ్యాటర్ విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. భారత్ గురించి తరచుగా చెడుగా మాట్లాడే పాకిస్తాన్ లాంటి దేశంలో కూడా విరాట్ కోహ్లీకి అభిమానులు ఉన్నారు. ఇండియాలో జరుగుతున్న ఐపీఎల్ 2025 లాగానే.. పాకిస్తాన్ సూపర్ లీగ్2025 పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా సోమవారం రావల్పిండి క్రికెట్ స్టేడియంలో ఇస్లామాబాద్ యునైటెడ్, పెషావర్ జల్మి జట్ల మధ్య ఒక మ్యాచ్ జరిగింది. అక్కడ విరాట్ కోహ్లీ క్రేజ్ కనిపించింది. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అభిమాని కూడా కనిపించాడు. ఆ అభిమాని ధరించిన జెర్సీపై విరాట్ కోహ్లీ ఐకానిక్ నంబర్ 18 అని రాసి ఉంది. ఈ అభిమాని ఫోటో వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# గ్లామర్‌తో స్టైల్ కలబోత..

## పాయల్ రాజ్‌పుత్ బోల్డ్ లుక్ వైరల్

టాలీవుడ్‌లో గ్లామరస్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పాయల్ రాజ్‌పుత్, మళ్లీ తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. ఇటీవల ఆమె షేర్ చేసిన ఫొటోషూట్ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. డార్క్ పర్పుల్ గౌన్‌లో, చక్కని మెటాలిక్ బెల్ట్‌తో, హెయిర్ స్టైలింగ్‌ను రెండు పికీటైల్స్‌లా మార్చి తనను ఒక డిఫరెంట్ గ్లామర్ లుక్‌లో చూపించింది. ముఖ్యంగా ఒక ఫోటోలో కనబడిన తీరు తీరు నెటిజన్లను ఆకట్టుకుంది. పాయల్ ఈ ఫొటోషూట్‌లో స్టైల్‌తో పాటు ఫన్ మూమెంట్స్‌ను కూడా కలిపింది. ఒకవైపు బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఆకట్టుకోగా, మరోవైపు చిరునవ్వుతో ఫోటోలకే కొత్త స్పార్క్ ఇచ్చింది. “మీ హృదయం ఎల్లప్పుడూ మిమ్మల్ని నడిపించనివ్వండి” అనే క్యాప్షన్‌తో ఈ ఫొటోషూట్‌లో ఉన్న భావోద్వేగాన్ని చెప్పకనే చెప్పింది.





## నటిని చుట్టుముట్టిన సీతాకోక చిలుకలు

నటి వామికా గబ్బి పరిచయం అవసరం లేదు. బాలీవుడ్ లో రైజింగ్ స్టార్‌గా ఈ బ్యూటీ హృదయాలను గెలుచుకుంది. ప్రస్తుతం తన తదుపరి చిత్రం ‘భూల్ చుక్ మాఫ్’ విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు సరసన వామిక నటించింది. మూవీ రిలీజ్ ముందు ముంబైలో జరిగిన హై-ఫ్యాషన్ గాలాలో వామిక ర్యాంప్ పై మెరిసింది. కళ్లు చెదిరే అందాన్ని డ్రమటైజ్‌గా ప్రెజెంట్ చేయడంలో తనకు సాటి లేరెవరూ అని వామిక నిరూపించింది. ఈ భామ ఆల్ బ్లాక్ ఎంబెస్‌మెంట్‌ను ఎంపిక చేసుకుంది. ప్రఖ్యాత ‘ది వర్డ్’ మ్యాగజైన్ కాస్ట్యూమ్ గాలాలో వామికా గబ్బి రెడ్ కార్పెట్‌పై గుబులు రేపే ప్రదర్శనతో ఆకట్టుకుంది. వైరల్‌గా చుట్టుముట్టిన సీతా కోక చిలుకలు తన ఒంటిపై వాలాయి! ఈ డ్రెస్ చూడగానే నెటిజనుల ఫీలింగ్ ఇది. ప్రత్యేకతతో కూడిన అందమైన డిజైనర్ బ్లాక్ గౌనును వామిక ధరించి కనిపించింది. స్ట్రాప్‌లెస్ కైలానీ బ్లాక్ గౌను ప్లంగింగ్ నెక్‌లైన్ తో ఎంతో ఆకట్టుకుంది. మెలోన్ క్రేప్ క్రిస్టల్ ఫాబ్రిక్‌తో తయారు చేసిన ఈ డ్రెస్ రిఫ్లెక్టివ్ షిమ్మర్ తో ఆకర్షణీయంగా కనిపిస్తోంది.

## దంగల్ నటి లవ్ మ్యాటర్ రివీల్!

బ్లాక్ బస్టర్ హిట్ దంగల్ మూవీతో బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా సనా షేక్ మంచి గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాతోనే పాన్ ఇండియా లెవెల్ లో పాపులర్ అయిన ఆ నటి.. అంతకుముందు తెలుగులో కూడా నటించింది. రీసెంట్ గా తెలుగు నిర్మాతపై క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేసి వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ బ్యూటీ.. తన ప్రేమ వ్యవహారంపై ఓపెన్ అయింది! దీంతో ఆమె ఇన్ స్టాగ్రామ్ పోస్ట్.. ఇప్పుడు ఫుల్ వైరల్ గా మారింది. అయితే చీరలతో తనకు పూర్తి స్థాయి ప్రేమ ఉందని రాసుకొచ్చింది. అదిరిపోయే శారీలో దిగిన పిక్స్ షేర్ చేయగా.. ఇప్పుడు ఇన్ స్టాలో ఆమె ఫోటోలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. స్పెషల్ ఇయర్ రింగ్స్ పెట్టుకున్న అమ్మడు.. చీరలో ఇచ్చిన పోజులు వేరే లెవెల్ అని చెప్పాలి. ఒక్క ఫోటో ఓ రేంజ్ లో ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. చీరలో అదిరిపోయారని చెబుతున్నారు. అందమే అసూయ పడేలా ఉన్నారని అంటున్నారు. శారీ లవ్ అంటూ హ్యాష్ ట్యాగ్ ఇస్తూ లైక్స్ కొడుతూ సందడి చేస్తున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. మొట్టమొదటి ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్షా జీవితం ఆధారంగా రూపొందిన వార్ డ్రామా సామ్ బహదూర్ మూవీతో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఫాతిమా. ఇప్పుడు అనురాగ్ బసు దర్శకత్వం వహించిన మెట్రో ఇన్ డినోతో సందడి చేయనుందన్న విషయం అందరికీ తెలిసిందే.



## అమిర్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి



కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమిర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు.దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు-గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్-లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.

## కథ కోసం నానా తంటాలు పడతా: నాగ్ అశ్విన్



'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు. నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా -ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.

## కథను నమ్మితే...ఇక రంగంలోకి దిగిపోతా

### నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ



విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు- మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463